శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# కన్నుల పండుగగా జొన్నవాడ కామాక్షితాయి కళ్యాణం

### ఉభయకర్తలు పుట్టా దంపతులు





**బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ లోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో చోళ అమావాస్య పురస్కరించుకొని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి నిత్య కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, లక్ష్మీకాంతమ్మ వ్యవహారించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛరణ నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి కళ్యాణం తిలకంచి పరవశించారు. కళ్యాణం అనంతరం స్వామి అమ్మవార్ల ప్రాకరోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు ఏటా స్వామి అమ్మవార్ల కళ్యాణం బ్రహ్మోత్సవాల సమయంలో అమావస్య రోజు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చోళఅమావస్య రోజు అమ్మవారి కళ్యాణం నిర్వహించడం ఎంతో శుభప్ర దమనిచెప్పారు. ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిదంపతుల పాలనలో నియో జకర్గంలోని ప్రజలందరికి, జిల్లాలోని ప్రజలందరికి మంచి జరగాలని ఆయన కాంక్షించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. పుట్టా సుబ్రమణ్యం, లక్ష్మీకాంతమ్మకు అర్చకలు వేదమంత్రోచ్ఛరణ నడుమ ఆశీర్వాదం అందించారు.

# సర్వేపల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



**మనుబోలు జనవరి 29 ప్రభాత వార్త** మండలకేంద్రమైన మనుబోలు కోదండరామపురం లోని సిఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రజావిజ్ఞాపనల పరిష్కార వేదిక నిర్వహించారు. ఇందులో భాగంగా మనుబోలు మండలంలోని ప్రతి గ్రామం నుండి మండల నాయకులు, అర్జీ దారులతో సిఆర్‌ఆర్ కళ్యాణ మండపం కిటకిటలాడింది. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రతి అర్జీదారుని సమస్యను సానుకూలంగా విని త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ప్రజలు సమస్యలు పరిష్కరించాలన ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి నెలాఖరులోగా సర్వేపల్లి నియోజకర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అంతే కాకుండా ప్రతి గ్రామంలోని ప్రతి సచివాలయాలకు ఆకస్మిక తనీఖిలు చేస్తానని తెలిపారు. మనుబోలు బాలికల పాఠశాల హెడ్మాస్టర్ వసంతకుమారి ఆద్వర్యంలో నిర్వహించనటువంటి నృత్యాలు, భరతనాట్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పొన్నూరు రామకృష్ణయ్య, మాజీ ఎంపిపి చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మనుబోలు నీటి సంఘం అద్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముంగర విజయబాస్కర్‌రెడ్డి, చేరెడ్డి పద్మనాభరెడ్డి, జనసేన పార్టీ సర్వేపల్లి ఇంచార్జి బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, మనుబోలు మండల జనసేన పార్టీ అద్యక్షులు పెనబాక ప్రసాద్, రైతు ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్, కనుపూరు కాలువ కమీటి చైర్మన్ వద్దినేని మస్తాన్‌నాయుడు, చల్లగిరి చిట్టిబాబు, వెందోటి బాస్కర్‌రెడ్డి, కలికి వేణురెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, కలికి రమేష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వినీల్‌రెడ్డి, చల్లగిరి ప్రసాద్, పెనబాక మహేష్, ఎస్‌కె జాకీర్, ఖాదర్‌వలీ, ఉదయ్ తదితర మండల కూటమి ప్రభుత్వ నాయకులు మండల ప్రభుత్వ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నెల్లూరు జైలు సూపరింటటెండెంట్ పై విచారణ

**నెల్లూరు క్రైం, జనవరి 29, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ శ్రీరామ రాజారావు పై వచ్చిన పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో జైళ్ళ శాఖ డిఐజి వరప్రసాద్ బుధవారం విచారణ చేపట్టారు. రిమాండ్ ఖైదీలతో సత్సంబంధాలు నేర్పుతూ కారాగారంలో వారికి అన్ని సౌకర్యాలు అందేలా చూసేందుకు సూపరింటెండెంట్ ఖైదీల నుండి, వారి బంధువుల నుండి నగదు తీసుకుంటున్నట్లు ఇటీవల సోషల్ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. బయటికి వచ్చిన ఓ రిమాండ్ ఖైదీతో జైలు సూపరింటెండెంట్ మాట్లాడుతూ లంచం అడుగుతున్న సంభాషణ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ సంఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విచారణకు ఆదేశించారు. హోం మంత్రి ఆదేశాల మేరకు డీఐజీ వరప్రసాద్ బుధవారం జిల్లా కేంద్ర కారాగారంలో విచారణ చేపట్టారు. సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో సంభాషించిన రాకేష్ అనే వ్యక్తిని కూడా విచారణకు పిలిపించారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన రాకేష్ జైలు లోపల అధికారులు ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని తనపై ఒత్తిడి తెస్తున్నట్లు మీడియా ముందు వెల్లడించారు. విచారణకు సంబంధించి వెలుగు చూసిన విషయాలను మీడియాకు వెల్లడించేందుకు జైలు అధికారులు నిరాకరించారు.

# వీధి దీపాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి

### టిడ్కో ప్రాంగణంలో హెల్ప్ డెస్క్, సచివాలయం, ఆసుపత్రుల ఏర్పాట్లు

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, మసీదు సెంటర్, లక్ష్మీ స్ట్రీట్ ప్రాం తాలలో పర్యటించి, జనార్ధన్ రెడ్డి కాలనీ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు సచివాలయ ఏర్పాటు, హెల్ప్ డెస్క్, అర్బన్ హెల్త్ సెంటర్ ఆసుపత్రులను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. స్థానిక సచివాలయాన్ని టిడ్కో ప్రాంగణంలోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వెంకటేశ్వరపురం గృహ సముదాయాల ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సంబంధించిన సమాచారాన్ని, ఇతర వివరాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గృహ సముదాయాల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించి అవసరమైన అన్ని వైద్య సేవలను అక్కడే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ హెడ్ వాటర్ వర్క్స్ కార్యాలయం లోని స్టోర్ లోని విద్యుత్ విధి దీపాలను కమిషనర్ పరిశీలించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చి వాటి నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రహంతు జానీ, హౌసింగ్, ప్లానింగ్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరాశ్రయుల కేంద్రం పునరుద్దరణ పనులను వెంటనే చేపట్టండి కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న నిరాశ్రయుల శిబిరాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, రాష్ట్రంలోనే ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. కమిషనర్ బుధవారం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలోని నిరాశ్రయుల శిబిరాన్ని సందర్శించి శిబిరంలో ఉన్న వారందరికీ సబ్బు, నూనె, ఇతర కాస్మోటిక్స్, దుప్పట్లు, నూతన వస్త్రాలు, ఇతర నిత్యావసర వస్తువులు అందించారు. అలాగే ప్రతి నెలా క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం ఏ.ఆర్.డి.పి.డి నిర్వహణలోని నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రము, నెల్లూరు నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిరోజు 40 మంది నిరాశ్రయులకు అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారాన్ని మూడు పూటలా అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. నిరాశ్రయుల కేంద్రం పూర్తిస్థాయిలో పునరుద్ధరించి స్లాబ్ వర్క్, కార్పెంటర్ వర్క్, ఎల్ట్రికల్, పెయింటింగ్ లు తదితర అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసేంతవరకు నిరాశ్రయులకు వేరే ప్రాంతంలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఏ.ఆర్.డి.పి.డి. నిర్వాహకులు దాసరి సుందరం, మదన్ మిశ్రా, నగరపాలక సంస్థ యం.హెచ్.ఓ.డాక్టర్. చాణక్య, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ.లు రహంతు జాని, శ్రీనివాసరావు, డి.ఈ.ఈ.రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి 29, ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 1843 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 67.494 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 350, ఎన్‌ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2750, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.140 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు. జనవరి29, ప్రభాతవార్త:

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



### వచ్చే నెల 5 నుంచి ఇంటర్ ప్రాక్టీకల్స్

### మార్చి 1వ తేది నుంచి ఇంటర్ సాధారణ పరీక్షలు

### పరీక్షా కేంద్రాల్లో అన్ని భద్రతా చర్యలు

### జిల్లా రెవెన్యూఅధికారి ఉదయభాస్కర్ రావు

**నెల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త** జిల్లాలో ఇంటర్మీడియల్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్‌వో చాంబర్‌లో ఇంటర్ పరీక్షలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 5వ తేది నుంచి ఇంటర్ ఒకేషనల్, 10వ తేది నుంచి ఇంటర్ జనరల్ ప్రాక్టీకల్స్ ఫిబ్రవరి 20వ తేది వరకు ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షా పత్రాలను జిల్లా కంట్రోల్ రూం నుంచి సెంటర్లకు పటిష్ట భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌కు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, కుర్చీలు, ఫ్యాన్లు మొదలైన మౌలిక వసతులు సమకూర్చుకోవాలని, అన్ని పరీక్షా కేంద్రాలను ముందుగా పర్యవేక్షించాలని ఆర్‌ఐవోకు సూచించారు. ఆర్టీసి అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అవసరమైన చోట ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్ ప్రాక్టీకల్స్ సాధారణ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత ఆర్‌ఐవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 141 సెంటర్లలో ఇంటర్ ప్రాక్టీకల్స్ 79 సెంటర్లలో ఇంటర్‌సాధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లుచెప్పారు. ఇంటర్ ప్రాక్టీకల్స్‌కు 25782 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 54200 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఇంటర్ పరీ క్షలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే విద్యా ర్థులు కాల్ సెంటర్ నెంబరు 0861-2320312లో సంప్రదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వైఓ నందన్, డిఎంఅండ్‌హెచ్‌ఓ సుజాత, డిఇవో బాలాజీ రావు, విద్యుత్ శాక ఎస్‌ఈ విజయన్, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మధుబాబు తదిత రులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు




### పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

### సీసీ కెమెరాలు ఏర్పాటు విషయంలో ముందుకు వచ్చిన దాతలు అందరికి కృతజ్ఞతలు

### సీసీ కెమెరా ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యేని సన్మానించిన పోలీసు శాఖ

**కందుకూరు, జనవరి 29, ప్రభాతవార్త** కందుకూరు పట్టణ శాంతి భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడటం జరగదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో బుధవారం స్థానిక పోస్టాఫీసు సెంటర్, పట్టణంలోని 43 ప్రాంతాల్లో సుమారు 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వ్యాపార స్థావరాలు, ముఖ్యమైన మార్గాలు, జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మాచర్లలో జరిగిన సంఘటనలు ప్రజలను భయబ్రాంతులకు గురి చేశాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటి పొరపాట్లు జరగకుండా ప్రజలంతా ధైర్యంగా ప్రశాంతంగా జీవించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుందని తెలిపారు. పట్టణంలోని ముఖ్యమైన వ్యాపార ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలు భయపడకుండా ఉండేందుకు పోలీసుశాఖతో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ చర్య వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గుతాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరస్తులు భయపడే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటుతో వ్యాపార వర్గాల నుండి విశేషమైన స్పందన లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలోని వ్యాపారస్తులు, హోటల్ యజమానులు, గోల్డ్ షాపు ఓనర్లు కలిసి తమవంతుగా సీసీ కెమెరా ఏర్పాటుకు నిధులు అందించారని వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సహకారంతోనే సమాజ భద్రతను కాపాడగలమని ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు శాఖ ఇలాంటి భద్రతా చర్యలకు మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు. ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదు. తప్పు చేసిన వారు శిక్షించబడతారు. పోలీసుల సహాయంతో వ్యాపార వర్గాల సహకారంతో పట్టణంలో సీసీ కెమెరా వ్యవస్థను మరింత బలోపేతం ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటులో ఎమ్మెల్యే తీసుకున్న చొరవ వల్లే పట్టణంలో త్వరగా ఏర్పాటులో ఎమ్మెల్యే తీసుకున్న చొరవ వల్లే పట్టణంలో త్వరగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గతంలో పట్టణంలో వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీసీ కెమెరాలు తన వంతుగా లక్ష రూపాయల సహాయాన్ని ఎమ్మెల్యే అందజేయడం జరిగిందని తెలియజేశారు. పట్టణంలోని వ్యాపారస్తులు అందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తమ వంతుగా సహాయాన్ని అందించారని వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగాపోలీసు శాఖ సీసీ కెమెరాల ఏర్పాటు కృషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు డీఎస్పీ శాలువాతో ఘనంగా సత్కరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు అందరిని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, గుడ్లూరు సీఐ మంగారావు, పట్టణ ఎస్సై సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# రూ.8లక్షల కోట్లు దోపిడి చేసిన జగన్



- ప్రజలపై రూ.10లక్షల కోట్ల భారం
- ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోని వైసీపీ
- అప్పులను తీర్చగల సత్తా చంద్రబాబుకే ఉంది

**నెల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వివిధ మార్గాల ద్వారా రూ.8లక్షల కోట్లు దోపిడికి పాల్పడ్డారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. అబ్దుల్ అజీజ్ బుధవారం నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైనా అద్భుతాలు .జరగడం లేదని ప్రజలు భావిస్తున్నారు. ప్రజలు అనుకున్న అద్భుతాలు అన్ని జరుగుతాయి. ఇచ్చిన హామీలకు మించి ప్రజలకు మంచి చేస్తా. అయితే ప్రజలు కొన్ని నిజాలు తెలుసుకోవాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని జగన్‌మోహన్‌రెడ్డి దివాళా స్థితికి చేర్చారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల పైన పది లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపారు. సంక్షేమం పేరుతో దోపిడి చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం. ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలి. జగన్‌మోహ న్‌రెడ్డి రాష్ట్రానికి ఇర్రిపెరబుల్ డ్యామేజ్ చేశారు. వచ్చిన సంపాదన జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అప్పులు ఏడాదికి 70 వేల కోట్లు అసలు వడ్డీ కట్టాల్సి వస్తుంది. ప్రజా సంక్షేమం కోసం వినియోగించాల్సిన 22 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని జగన్‌మోహన్‌రెడ్డి చేసిన బకాయిలు తీర్చడానికి ఉపయోగించాల్సి వచ్చింది. ఫీజు రియింబర్స్‌మెంట్, చిక్కి, కోడిగుడ్లు, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ ధాన్యం, ఉద్యోగులకు ఇరిగేషన్, కాంట్రాక్టర్లకు గృహ నిర్మాణాలకు, ఉపాధి హామీకి, జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన బకాయిలు లక్ష 40 వేల కోట్లు. చంద్రబాబు బకాయిల చెల్లింపులతో పాటు వనరులను సమకూర్చుకోవాలి. జగన్‌మోహన్‌రెడ్డి విలాసాలకు జల్సాలకు రూ.19,871 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని ధ్వజమెత్తాడు. ముఖ్యమంత్రికి కొన్ని సౌకర్యాలు సమకూర్చడం అవసరమే కాదనలేదు. కానీ విలాసాలు కోసం ప్రజాధనాన్ని వృధా చేసింది. అంతా ఇంతా కాదని విమర్శించారు. రంగులు మార్చడం కోసం మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అదే 3 వేల కోట్లు మన దగ్గర ఉండి ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మరో రూ.60వేల కోట్లు తెచ్చేందుకు ఆస్కారం ఉండేదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు 100 కోట్ల ప్రజాధ నాన్ని ఉపయోగించారు. అందులో కేవలం పెన్ను పేపర్‌కు 100 కోట్లు ఖర్చు చేశాడని మండిపడ్డాడు. సర్వే రాళ్లపైన బొమ్మ వేయించుకున్న ఏకైక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి దాన్ని ఖర్చు రూ.7 వందల కోట్ల రూపాయలు, ఆ మొత్తం బడుగు బలహీన వర్గాలకు ఒక ఏడాది బడ్జెట్ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. జగన్‌మోహన్‌రెడ్డి వివిధ మార్గాల ద్వారా 8 లక్షల కోట్ల రూపాయలు దోపిడి చేశారని పేర్కొన్నారు. ప్రజలను, డెమోక్రసీని పట్టించుకోని ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పాపాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను ముందుకు తీసుకెళ్లే సత్తా ఉన్న ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. త్వరలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడం ప్రజలు చూస్తా రన్నారు. దేశ వ్యాప్తంగా చంద్రబాబును అందరూ గౌరవిస్తారు. ఆయన సామర్థ్యమే ఆయనకు ఆ చరిష్మా తెచ్చి పెట్టందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగ ఉండబోతుంది. మన బిడ్డల భవిష్యత్తు తన బిడ్డలకు బంగారు భవిష్యత్తు రాబోతుందని తెలియజేశారు.

# పారదర్శకంగా వీధి వ్యాపారుల ఇంటర్వ్యూలు అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త:** నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాఫర్ సాహెబ్ కాలువ నుండి మైపాడు గేటు వరకు తాత్కాలికంగా ఏర్పాటు చేయు షాపులకు దరఖాస్తులు చేసుకొన్న వీధి వ్యాపారులకు టౌన్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని అదనపు కమిషనర్ నందన్ తెలియజేశారు. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్వ్యూలను 30, 31ఈ నెల తేదీలలో అనగా రేపు, ఎల్లుండి కూడా టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు నిర్వహిస్తారని తెలియజేసారు. టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మాపి.డి.రాధమ్మ, బాలకృష్ణ, మదన్ మిశ్రా పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం



### నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**నెల్లూరు క్రైం, జనవరి 29, ప్రభాతవార్త** ఒంటరిగా కనిపించిన మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు ఓ ప్రబుద్ధుడు. అతని చెర నుండి ఆ అమ్మాయిని కాపాడుతున్నట్లుగా నటించి ఏకంగా అఘాయిత్యమే చేశాడు. మరొక దుర్మార్గుడు. సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఇద్దరు నిందితులను సంతపేట పోలీసులు త్వరగా పట్టుకుని, ఫోక్సో కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి నెట్టారు. సంఘటన సంబంధించిన వివరాలను బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్పి సింధు ప్రియ వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు సంతపేటలోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటున్న మైనర్ బాలిక కనిపించడం లేదంటూ 26వ తేది ఉదయం పాఠశాల సిబ్బంది సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సిఐ దశరథ రామారావు తన సిబ్బందితో కలిసి బాలిక కోసం అన్ని చోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బాలికని కనుగొని విచారించగా సైదాపురంకు చెందిన దండే నిరంజన్ అనే వ్యక్తి పాఠశాల నుండి బాలికను మాయ మాటలు చెప్పి సౌత్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తుండగా స్థానికులు గమనించి మందలించగా బాలిక అతని చెర నుండి తప్పించుకుని వెళ్ళిపోయే క్రమంలో స్థానిక బీవీ నగర్‌కు చెందిన పెంచల పృథ్వి అలియాస్ రాజేష్ అనే యువకుడు సదరు బాలికను వెంబడించి జాగ్రత్తగా ఇంటికి చేరుస్తానని మాయ మాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి బాలికపై పలుమార్లు అత్యాచారానికి ఒడికట్టాడు. అనంతరం బాలికలు తీసుకొచ్చి ఆత్మకూరు బస్టాండ్ వద్ద వదిలిపెట్టి వెళ్లిపోయాడు. బాలికను గాలిస్తున్న పోలీసులకు దొరకడంతో తీసుకెళ్లి విచారించగా జరిగిన విషయాలన్నీ బయటపడ్డాయి. దీంతో కేసు నమోదు చేసుకున్న సంతపేట పోలీసులు నిందితుల్లో మొదటి వాడైన దండే నిరంజన్‌ను, రెండవ నిందితుడు రాజేష్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సంతపేట సిఐ దశరథ రామారావు, ఎస్ఐ బాలకృష్ణ, ఇతర సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## పశు వైద్య శిబిరాలు ఉపయోగకరం



**పోతిరెడ్డిపాలెం(కోవూరు),జనవరి 29 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధ వారం పశు వైద్య శిబిరాన్ని లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 75 గేదెలకు నట్టల నివారణ మందును, 52 దూడలకు నులిపురుగుల మందును 98 గొర్రెలకు బొబ్బర్లు జబ్బు రాకుండా టీకాలు, 170 కోళ్లకు టీకాలు వేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం ద్వారా వచ్చిన మందులను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు, పాడి రైతులు ఉన్నారు.

## ఎత్తులు, బరువులు ఖచ్చితంగా ఉండాలి



**కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట పాటలతో కూడిన విద్యాబోధనను అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో బుధవారం కోవూరు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు సంబంధించి ఎత్తు, బరువులను ఖచ్చితంగా తూచి వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి నెల తప్పనిసరిగా 10వ తేది లోగా ఈ కార్యక్రమం పూర్తి కావాలన్నారు. చిన్నారులకు ప్రీ స్కూల్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. రికార్డు రిజిస్టర్‌ల నిర్వహణ పారదర్శకంగా చేపట్టి విధుల పట్ల నిర్లక్ష్యం చూపరాదన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అడహక్ కమిటీ ఏర్పాటు



**కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ బుధవారం సమావేశమై కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలో అడహక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జీపీఏ అధ్యక్షుడు ఎస్ఎం గౌస్ మాట్లాడుతూ కోవూరు తాలూకా పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన అడహక్ కమిటీ కోవూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టీవో కిరణ్‌కుమార్‌ను కలిసి క్యాలెండర్లు, పర్సులు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. చంద్రమౌళి, సహాధ్యక్షుడు పి. ప్రతాప్, ప్రధాన కార్యదర్శి యు. రామకృష్ణయ్య, కోశాధికారి మడపర్తి అంకయ్యలు ఉన్నారు.

## కలువాయమ్మ సన్నిధిలో దేవి మూల మంత్ర హోమాలు



**కలువాయి జనవరి 29 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి సన్నిధిలో బుధవారం దేవి మూల మంత్ర హోమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. యజ్ఞేశ్వరునికి పూర్ణాహుతి సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి మాసం అమావాస్యంనాడు శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్థానం నందు గ్రామ సుభిక్షం కొరకు అమావస్య పూజలను దేవి మూల మంత్ర హోమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు,అర్చకులు పునగాని కలువాయమ్మ తెలిపారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆత్మకూరు వెంకటేశ్వర్లు, మస్తానమ్మ దంపతులు ఆత్మకూరు వెంకట నితేష్‌కుమార్‌లు వ్యవహరించారు.

## సంగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు



**సంగం జనవరి 29 ప్రభాతవార్త :** సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో రోడ్డు భద్రతా మాసో త్సవాలను ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు సహాయం చేసిన వ్యక్తులకు ప్రభుత్వం తగిన పారితోషకం ఇస్తుందని తెలిపారు. ప్రాణం ఎంతో విలువైనదని ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులకు వైద్య చికిత్స అందిస్తు ప్రాణాలు నిలబడుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ అశోక్‌కుమార్,రోడ్డు సేఫ్ట్ మెడికల్ ఆఫీసర్ పి.స్వరూపారాణి పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లదారుల భరతం పడతాం..!



**కావలి, జనవరి29 ప్రభాతవార్త :** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్లు వేయడం, ఆ లేఅవుట్లలో ప్రభుత్వభూమి, గుంటలు, కాలువలు ఉంటే వారి భరతం పడతామని కావలి ఎంపిడీఓ శ్రీదేవి హెచ్చరించారు. ఆమె బుధవారం మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు అనుమతులులేని అక్రమ లేఅవుట్లపై కొరడా ఝుళిపిస్తున్నామన్నారు. కావలి ఎంపిడీఓ కార్యాలయ పరిధిలోని 11 పంచాయితీలలో 24 అక్రమ లేఅవుట్లు వేసినట్లు గుర్తించామన్నారు. ఇప్పటికి రుద్రకోటలో 2 లేఅవుట్లు, తుమ్మలపెంటలో 1 లేఅవుటు, ఆముదాలదిన్నెలో 1 లేఅవుట్‌పై హద్దురాళ్లు, తదితరవాటిని తొలగించడం జరిగిందన్నారు. పోచమ్మదరువు దగ్గర ఉన్న భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. రూరల్ మండలంలోని రుద్రకోట, ఆముదాలదిన్నె, గౌరవరం, కొత్తపల్లి, ఆర్‌సిపాలెం, సర్వాయపాలెం, మన్నంగిదిన్నె, తుమ్మలపెంట, అన్నగారిపాలెం తదితర పంచాయితీల్లో అక్రమలేఅవుట్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ అక్రమ లేఅవుట్‌లో ప్రభుత్వభూమి, గుంటలు, కాలువలు ఏమున్నా వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన భూములు లేకపోతే వెంటనే నుడా అనుమతి పొందాలని హెచ్చరించారు. ఈ అక్రమ లేఅవుట్లకు సంబంధించిన భూమి రైతులపేరుతోనే ఉందని ఆమె ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ 24 అక్రమలేఅవుట్లకు సంబంధించి 3 మాత్రమే కన్వర్షన్ అయ్యాయని ఆమె తెలిపారు. నుడా అనుమతులు లేకుండా అక్రమలేఅవుట్లు వేస్తే చర్యలు తప్పవని ఆమె తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. ఈ 24 అక్రమ లేఅవుట్లదారులకు నోటీసులుకూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 24 అక్రమలేఅవుట్ల ప్రభుత్వ భూమిని, కాలువలను, గుంటలను అన్ని స్వాధీనం చేసుకుంటామన్నారు. ఇవి లేకపోతే నుడా అనుమతిని వెంటనే పొంది చూపించాలన్నారు. దీనిలో ఎవ్వరికీ మినహాయింపు అంటూ ఉండదని, అక్రమ లేఅవుట్‌దారులందరూ మాకు ఎవరైనా ఒకటేనని ఎంపిడీఓ శ్రీదేవి తెలిపారు. అయితే, ఈ లేఅవుట్ ఎవరిది అని అడిగితే మాకు తెలియదు అన్న సమాధానం వస్తుందన్నారు. వేసిన లేఅవుట్‌దారుల పేర్లు బయటకు పొక్కకపోగా రైతులపేరుతోనే ఈ భూమి ఉందన్నారు.

## స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అభివృద్ధికై క్రీడా సామాగ్రి అందజేత

**వింజమూరు, జనవరి 29, ప్రభాతవార్త :** స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అభివృద్ధికై విద్యార్థులకు శ్రేడ్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి వాగల శ్రీహరి బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్యకు క్రీడా సామాగ్రిని అందజేశారు. జిల్లా నెహ్రూ యువ కేంద్రం వారి సౌజన్యంతో వాగాల శ్రీహరి ద్వారా పాఠశాలలోనే విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఉత్తీర్ణులై పాఠశాల నుంచి మంచి స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో శిక్షణ పొందాలని ఉద్దేశంతో వీటిని అందజేశారు. ఈ వయసులో విద్యార్థినీ, విద్యార్థులు చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఆటల వైపు మళ్లించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులకి గేమ్స్‌కు సంబంధించిన వాలీబాల్ అండ్ నెట్ ఉచితంగా వారికి బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడా రంగంలో మంచిగా ఆటలు ఆడి వారి ఆరోగ్య, కుటుంబ ఆర్థిక పరిస్థితులను అధిగమించే విధంగా ఫిజికల్ ఉపాధ్యాయులు ద్వారా మంచి తర్ఫీదు ఇవ్వాలని పై ఉద్దేశంతో వాలీబాల్ అండ్ నెట్టును అందించడం జరిగింది. అలాగే జూన్ లోపల పాఠశాలకు నెట్ బాలు క్యారమ్స్ బాల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడా సామాగ్రిని మా సంస్థ ద్వారా ఉచితంగా అందజేస్తామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ తిరుపాల్‌రెడ్డి, సుమలత, అంజయ్య, పీఈటీ ఎన్.మాచర్ల, ఎంఆర్సీ జలీలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి



**కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త :** కోవూరు మండలం కోవూరు పంచా యతీలో ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే కార్యక్రమానికి ఆయా ప్రాంతాల్లో ఉన్న రైతులు రీ సర్వే బృందానికి పూర్తిస్థాయిలో సహకరించాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో ప్రస్తుతం జరుగు తున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని బుధ వారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ రెవెన్యూ అధికారి వారీగా ఈ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ముందు రోజే ఏ ప్రాంతంలో సర్వే చేస్తారో ఆ ప్రాంతంలోని రైతులకు ఈ సర్వేకు సంబంధించి సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తమవంతుగా ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొని సర్వేకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## శరవేగంగా జరుగుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులు



**కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త :** కోవూరు ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో ఇటీవల కాలంలో మంజూరైన తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కోవూరు ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు స్థానిక ఆర్అండ్‌బీ కార్యాలయంలో బుధ వారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి సూచనలతో ప్రస్తుతం ఈ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అయితే రైతులు తమ ఇష్టానుసారంగా ఈ రోడ్లపై కేజీ వీల్స్‌తో తిరగడంతో నిర్మాణ పనులు చేపట్టిన కొద్ది రోజులకే ఈ కేజీ వీల్స్ కారణంగా రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తారు రోడ్డు నిర్మాణాలపై గానీ, సిమెంట్ రోడ్డు నిర్మాణాలపై గానీ ప్రయాణిస్తే అటువంటి వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామస్తులు కూడా ఈ రహదారి మనది అనే భావనతో వేసే రోడ్లను ధ్వంసం చేయవద్దని ఈ సందర్భంగా ఆయన పేర్కొ న్నారు. తారు రోడ్డు నిర్మాణాలపై కేజీ వీల్స్‌తో ట్రాక్టర్ వెళ్తే కొద్ది రోజులకే ఆ రోడ్ల స్వరూపం పూర్తిగా మారిపోతుందన్నారు.

## దోమ ఉధృతిని పరిశీలించి మందులు వాడుకోవాలి



**కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త :** ప్రస్తుతం మండలంలో వరి సాగు చేసే రైతులు దోమ ఉధృతి పూర్తిస్థాయిలో పరిశీలించి సిఫార్సు చేసిన మోతాదులోనే మందులు వాడుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ తూర్పు పల్లిపాలెం ప్రాంతంలో బుధ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలన్నారు. ఓటీపీ ద్వారా గానీ, తంబ్ ద్వారా గానీ ప్రతి ఒక్కరూ సంబంధిత గ్రామ పరిధిలో ఉన్న వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంటను నమోదు చేసుకోవాలన్నారు. దీని వలన రైతులకు అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఈ పంట నమోదు తప్పనిసరి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కోవూరు కాలువ, పులక కాలువలకు పూడిక తీయించాలని ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రైతులు విజయకుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, చైతన్య, మెహర్నిసా ఉన్నారు.

## సర్వసభ్య సమావేశానికి గైరుహాజరైన అధికారులపై అసంతృప్తి



**సీతారామపురం జనవరి 29 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధ్యక్షులు చింతంరెడ్డి పద్మావతి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదట ఎంపిడిఒ అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ఉపాధిహామి పథకం ద్వారా పేదలకు పని కల్పించాలని,పనికి వెళ్లిన వారికి కూలీలు తక్కువ వేయకుండా చూసుకోవాలని రాబోయే వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకొని మండల వ్యాప్తంగా నీటి ఎద్దడిని అరికట్టేందుకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలన్నారు.అనంతరం బిట్-1 ఎంపిటిసి పి.సి అల్లూరు రాజు మాట్లాడుతు నీటిపైపుల కొరకు తొవ్విన కాలుకలు సరిగా పూడ్చనందు వల్ల అటు వాహనదారులు ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు.అనంతరం మండలంలో 14 మంది సర్పంచ్‌లు ఉండగా కేవలం ఇద్దరే సమావేశానికి హాజరైయ్యారు.రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు సమావేశానికి హాజరై సంవత్సర కాలం అయిందని పలువురు ఆరోపించారు.అదే విధంగా విద్యుత్ శాఖ వారు కూడా హాజరు కాకపోవడంతో ప్రజాప్రతి నిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యుత్‌శాఖ,రెవిన్యూ సమస్యలు ఎవ్వరిచెప్పుకోవాలని ప్రజాప్రతి నిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చెరకుపల్లి రమణారెడ్డి,ఎంపిడిఒ బాస్కర్,వైస్ ఎంపిపి శారమ్మ,ఎంఇఒ మస్తాన్‌వలి,ఇఒపిఆర్‌డి భార్గవి,ఏపిఒ సుభాషిణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జవహర్‌భారతి కళాశాలలో అథ్లెటిక్ మీట్



**కావలిరూరల్, జనవరి29 ప్రభాతవార్త :** జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ డిఆర్ క్రీడామైదానంనందు బుధవారం 2024-25 విద్యాసంవత్సరానికిగాను యాన్యువల్ అథ్లెటిక్‌మీట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభి ంచడం జరిగింది. ఈ పోటీలలో జవహర్‌భారతి డిగ్రీక ళాశాల, జవహర్‌భారతి జూనియర్ కళాశాల, జవహర్‌భారతి నర్సింగ్ కళాశాలల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జయాపజయాలు ముఖ్యంకాదని, క్రీడాకారులు పాల్గొని క్రీడలు ఆడడం ముఖ్యమని తెలియచేశారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. జవహర్‌భారతి కళాశాల క్రీడలకు పుట్టినిల్లని క్రీడలలో రాణించడానికి కావల్సిన అన్ని సదుపాయాలు, ప్రోత్సాహకాలు మనకు ఉన్నాయని తెలియచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడారు. క్రీడలవల్ల విద్యార్థులలో శారీరక పటుత్వం వస్తుందని తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం ఏర్పడుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శామ్యూల్‌రాజ్, జవహర్‌భారతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరుబ్యూలా, జవహర్‌భారతి డిగ్రీకళాశాల స్వయంఉపాధికోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్. మాల్యాద్రి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో కళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ పి.ప్రసాదరెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగాయి.

## లెక్కలవారిపాలెం గ్రామంలో పశువైద్య శిబిరం



**వింజమూరు,జనవరి 29, ప్రభాతవార్త :** పంచాయతీ పరిధిలోని లెక్కలవారిపాలెం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. వింజమూరు సహాయ పశువైద్య సంచాలకులు డాక్టర్ కే.రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంల 76 పశువులకు సాధారణ ఫరీక్షలు 37 ఎదకు రాని పశువులు 50 చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా 400 పశువులకు నట్టల నివారణ మందులను తాపించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పశు యజమానులు తమ పశువులను జాగ్రత్తగా ఆరోగ్యవం తంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏ చిన్న ఇబ్బంది కలిగిన వెంటనే పశువైద్యాధికారిణి సంప్రదించి తగిన సూచనలు, సలహాలు పాటించాలన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పశు సంపద ఉంటుందన్నారు కావున పశు యజమానులు పశువైద్యాధికారుల సిబ్బందిని సంప్రదిస్తూ సూచనలు సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుగణన సహాయకులు వై.కృష్ణయ్య, సహాయకులు పీవీ శేఖర్, రాజశేఖర్, వంశీ, పశు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం



**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త -విద్య :** ఎల్లపుడుసేవా కార్యక్రమాల్లో ముందు ఉండి ప్రజలకు సేవ చేస్తున్న ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయని తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పిర శ్రీనివాసులు, తెలుగుదేశం నగర మహిళా విభాగం అధ్యక్షులురాలు కప్పిర రేవతిలు తెలిపా రు. బుధ వారం నగరంలోని స్థానిక రంగ నాయకుల పేటలోని ఆర్య వైశ్యబు లియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ మండపంలో ఆ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు వృద్దాప్య పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కప్పిర దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొని పెన్షన్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తనాన్ని పరిశీలిస్తే సత్రాలు, పాఠశాలలు, బస్ షెల్టర్లు, వంటి ఎన్నో దార దర్మాలను చేసిన ఘనత ఆర్యవైశ్యులకు దక్కుతుందని కొనియాడారు. ఆర్యవైశ్యులు నిత్యం వాప్యారాలను అబివృద్ధి చేసుకోవటంతో పాటూ సమాజ సేవలో ముందు వరుసలోఉండారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గత 18 ఏళ్లుగా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 70మంది వృద్దులకు పెన్షన్‌ల పంపిణీ చేయటం గర్వకారనమన్నారు. అలాగే అసోసియేషన్ సిబ్బందికి 100మందికి పైగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించటం సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం వృద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య బులియన్ మర్చంట్ , పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోనగళ్ల శోభన్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఫణీంద్ర, అయితా సుబ్బరాయుడు, తిరువీధి కిషోర్, చందోలు సతీష్‌కుమార్, సొమిశెట్టి రమేష్‌బాబు, వుల్చూరి శ్రీనివాసులు, పువ్వాడ రమేష్, లక్ష్మీనారాయణ, కృష్ణ, సురేంద్ర, శ్రీధర్, ఈశ్వరయ్య, శివ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మత్యకారసంఘ సొసైటి సభ్యులమధ్య వివాదం

**జలదంకి,జనవరి29,ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాక బాలన్సింగ్ రిజర్వాయర్ మత్యకారసంఘ సొసైటి సభ్యులమధ్య బుధవారం వివాదం నెలకొంది.పాలకవర్గ కాలపరిమితి ముగిసిన అనంతరం రిజర్వాయర్‌లో చేపపిల్లల పెంపకం తదితర విషయాలపై సభ్యులమధ్య విభేదాలు నెలకొని వున్నాయి.అదికార,ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారికి ఇది ప్రిస్టేజిగ మారివుంది.ఈక్రమంలోసంఘానికి ఎన్నికలు జరిగిన అనంతరం ఎవరు విజయంసాదిస్తే ఆపాలకవర్గం నిర్వహణ చేపట్టవలసివుంది అప్పటి వరకు ఎవరుకూడ ఈవిషయంలో దూరంగ వుండాలన్నది ఒకవర్గం వాదన,కాదుఅనాదిగ వస్తున్న ఆనవాయితి ప్రకారం అదికారపక్షం వారు నిర్వహణ వంటివి చేపట్టడం తంతు కావున ఆప్రకారం నడచు కుందాం సహకరించండని మరోవర్గం పట్టుపడుతున్నారు.ఈనేపద్యంలో ఇటీవల పోలీసులు ఇరువ ర్గాల వారితో చర్చించి నచ్చజెప్పారు.అయితే గత రెండురోజులక్రితం ఒకవర్గం వారు తూములకు మెస్‌వంటివి ఏర్పాటు చేసి కొంత మొత్తంలో చేపపిల్లలను వదివున్నారని ఆరోపణవుంది.దీంతో గతపాలకవర్గానికి సంబం దించిన కొంతమంది బుదవారం రిజర్వాయర్ వద్దకు చేరుకొని వలలను తొలగిం చేప్రయత్నంలో వున్నారన్ని సమాచారంతో ఇరువర్గాలవారు చెరువువద్దకు చేరుకున్నారు. వాదోపవాదాలు జరుగుతున్న సందర్భంలో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో హుటాహుటిన కలిగిరి సిఐ లక్ష్మీనారా యణ, జలదంకి ఎస్ఐ లతీవున్నీషలు తమ సిబ్బందితో రిజర్వా యర్‌వద్దకు చేరుకు న్నారు. ఇరువార్గలవారితో మాట్లాడారు. కౌన్సి లింగ్‌కూడా ఇచ్చారు.ఉద్రిక్తలకు తావు లేకుండ చట్టప్రకారం నడుచు కోవాలని సూసిం చారు.అతిక్రమిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించి పంపించి వేశారు.దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## రేబాల,దారమడుగులో పొలం పిలుస్తుంది



**బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల,దామరమడుగు రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి. విజయ్‌కుమార్‌నాయక్ మాట్లాడుతు మాని పండు తెగులు నివారణకు ప్రొఫికోనజోల్ 1 మిల్లి మీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచిచడం జరిగింది. మండల వ్యవసాయాధికారి ఎం.సురేంద్రరెడ్డి మాట్లాడుతు ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో ఉన్నటు వంటి విలేజి అగ్రికల్చర్ అసిస్టెంట్‌ని సంప్రదించి ఈ పంటలో వారు సాగు చేసే విస్తీర్ణాన్ని నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ పంటలో నమోదైన రైతులకు మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పంట చేసుకున్న ప్రతి రైతు తప్పని సరిగా ఈకెవైసి కూడా చేయించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విఎఏ బి.పవన్‌కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బెంగుళూరుకు అదనపు రైళ్లు నడపాలి



**నెల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నుండి బెంగుళూరికి అదనపు రైళ్లను నడపాలని భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ఎన్‌కే యశ్వంత్ సింగ్ బుధవారం నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌లో ఆ స్టేషన్ మేనేజర్ శివయ్యకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ నెల్లూరు నుండి బెంగుళూరు మధ్య రైలు సేవలను పెంచాల్సిన అత్యవసర అవసరాన్ని స్టేషన్ మాస్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో రెండు రైళ్లు మాత్రమే నడుస్తున్నాయని, ఇది పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి సరిపోదని తెలియజేశారు. ఇందుకు విరుద్ధంగా నెల్లూరు నుండి తమిళనాడులోని చెన్నైకి నుంచి నెల్లూరు నుండి తెలంగాణలోని హైదరాబాద్‌కు అనుసంధానించే అనేక రైలు సేవలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ రైళ్ల కొరత ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారు నెల్లూరు, బెంగుళూరు మధ్య తరచుగా ప్రయాణించే సాధారణ ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోందన్నారు. చాలా మంది ప్రజలు నెల్లూరు, బెంగుళూరు మధ్య క్రమం తప్పకుండా ప్రయాణిస్తున్నారని, రైలు ఎంపికలు పరిమితంగా ఉండటం వల్ల చాలా మంది ప్రైవేటు బస్సులపై ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. దీని వల్ల ప్రయాణికులపై బస్సు ఛార్జీల భారం పెరుగుతుందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని నెల్లూరు నుండి బెంగుళూరు మధ్య అదనపు రైలు సేవలను ప్రవేశపెట్టాలని స్టేషన్ వార్షిక విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విజయవాడ జంక్షన్ నుండి నెల్లూరు మీదుగా బెంగుళూరుకు రైలు మార్గం ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన చెప్పారు. ఇది ప్రయాణికులపై భారాన్ని తగ్గించడమే కాకుండా మరింత సరసమైన నమ్మదగిన రవాణా మార్గాలను కూడా అందిస్తుందన్నారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకుని ఈ రెండు ముఖ్యమైన నగరాల మధ్య కనెక్టివిటిని పెంచడానికి అవసరమైన ఆయనను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు హేమంత్, బీజేపీ నాయకులు పెంచలయ్య, లాల్ ఖాజా మస్తాన్, సుందరం, శ్రీనివాసులు, శౌరి శ్రీనివాస్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.2వేలతో రూ.40లక్షల ప్రమాద భీమా

**వింజమూరు, జనవరి 29, ప్రభాతవార్త :**భారతీయ స్టేట్ బ్యాంకు వ్యక్తిగత ప్రమాద భీమా పథకాన్ని(పీఏఐ) మరింత విస్తరించేందుకు కృషి చేస్తుందని వింజమూరు శాఖ చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ.20వేలు ప్రీమియంతో రూ.40లక్షల ప్రమా ద భీమా కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలియజేశారు. ఈ పథకాన్ని బ్యాంకు పొదు పు ఖాతారులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగించేందుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రయత్నం చేస్తుం దని ప్రీమియం రూ.100కు రూ.2లక్షలు మొదలుకుని గరిష్టంగా రూ.2వేలకు రూ.40 లక్షల భీమా పొం దవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, కరెంటు షాక్, వరదలు, భూకంపం, పాము, తేలు కాటు, మర ణాలకు భీమా వర్తిస్తుందన్నారు. 18 నుంచి 65 ఏళ్ల వయస్సు వారెవ్వరైనా భీమా చేయిం చుకోవచ్చ న్నా రు. ఈ పరిసర ప్రాంతాలలోని ప్రజలు సామాన్యంగా రైతు వర్గాలకు చెదిన వారినివారు తనప్రాణాల ను సైతం లెక్కపెట్టకుండా వేకువ జాము నుండే పనులకు వెళ్తుంటారని అలాంటి వారు పొరపాటున ప్రమా దాలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అలాంటి వ్యక్తుల కుటుంబాలకు ఆసరాగా నిలిచేం దుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకు వచ్చిందన్నారు. కావున పరిస్థితులను దృష్టిలో ఉంచు కుని బ్యాంకు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే ఖాతాదా రుల శ్రేయసును దృష్టిలో ఉంచుకుని బ్యాంకులో నూతనంగామూడు లాకర్లను ఏర్పాటు చేయడం జరిగిం దన్నా రు.కనుక ఖాతాదారులు లాకర్ సౌకర్యం కూడా పొందవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో బ్యాంకు సిబ్బ ంది ఉన్నారు.

## సబ్సిడి రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఆత్మకూరు,జనవరి29,ప్రభాతవార్త:** ఆత్మకూరు పురపాలక సంఘంలో వెనుకబడిన తరగతుల బిసి సంక్షేమ శాఖ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారి జీవనోపాధికి సబ్సిడీ రుణాలు అందిస్తారని మున్సి పల్‌కమీషనర్ గంగాప్రసాద్ తెలిపారు. ఈనెల 30నుండి ఫిబ్రవరి 7వ తేదీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వాలన్నారు. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసేవారు వారి దరఖాస్తును ఎపిఒబిఎంఎంఎస్‌లో ఈనెల 30 నుండి ఫిబ్రవరి 7వ తదేఈలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుడు కులము, పుట్టినతేదీ సర్టిఫికేట్లు, ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్, సెల్‌ఫోన్ నెంబర్ తీసుకొని ఆన్‌లైన్ సెంటర్‌లో కానీ, సమీప సచివాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్‌కమీషనర్ గంగాప్రసాద్‌కోరారు.

## మనుబోలు తహసిల్దారుకి ఘన సన్మానం



**మనుబోలు జనవరి 29 ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న మనుబోలు తహసిల్దారు సుబ్బయ్యని జనసేన నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్వేపల్లి ఇంచార్జి బోబ్బేపల్లి సురేష్‌నాయుడు, మనుబోలు మండలాద్యక్షులు పెనబాక ప్రసాద్, ఉపాధ్యాక్షులు ఎస్‌కె. ఖాదర్‌వలీ, 6 వవార్డు నీటితీరువా మెంబర్ పెనుబాక మహేష్, ఎస్‌కె జాకీర్, ఉదయ్ తదితరులు పాల్గోన్నారు.

## జనవిజ్ఞానవేదిక క్యాలెండర్ అవిష్కరణ



**కావలిరూరల్, జనవరి29 ప్రభాతవార్త** జనవిజ్ఞానవేదిక పట్టణశాఖ సహకారంతో పట్టణ అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం కావలి రూరల్‌మండలం సర్వాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలనందు జనవిజ్ఞానవేదిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించి స్టిక్కర్లను అంటించడం జరిగింది. అనంతరం తోట వెంకటేశ్వర్లు మూఢనమ్మకాలను పారద్రోలాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్య కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలు




**ముత్తుకూరు, జనవరి29, ప్రభాత వార్త:** ముత్తుకూరులోని మత్స్యకళా శాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్య ంలో బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. సిఐ రోడ్డు భద్రత గురించి నియమాలను ప్రజలందరూ తప్పక పాటించాలని, ముఖ్యంగా ద్విచక్రవాహనాధికారులు హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మత్స్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ. బాలసుబ్రమణ్యయన్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్శిటీ ఆఫీసర్ డా. ఎన్. మాధవన్, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సిఐ ఎం. రవినాయక్, కార్తీక్ పవన్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్సె పెక్టర్ జి. రఘునాథరెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్సె ఫెక్టర్ ఎన్. మల్లికార్జున రెడ్డి, ఎస్ఐ పి. విశ్వనాథరెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది, ట్రాన్స్ ఫోర్ట్ సిబ్బంది, మత్స్య కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## టీచర్లను అడ్డుకున్న కాలనీవాసులు

**మర్రిపాడు, జనవరి29,ప్రభాతవార్త:** మండలంలోని చుంచులూరు గ్రామంలోని దళితవాడ ఎలిమెంటరీ స్కూల్లో బుధవారం స్కూల్‌టీచర్లను కాలనీవాసులు అడ్డుకొని నిరసన తెలిపారు. దళితవాడలో ఉన్న స్కూల్లో ఉన్న 20 మంది విద్యార్థులను కిలోమీటరు దూరంలో మరో స్కూల్‌కి మార్చారు. దాంతో కాలనీవాసులు దళితులమని తమను అవమానించడంగా భావించి వారు నిరసన తెలిపారు. యధాస్థితిలో 3,4,5 తరగతుల విద్యార్థులను ఉంచేదాకా ఉపాధ్యాయులను స్కూలుకు రానిచ్చేది లేదంటూ కాలనీవాసులు టీచర్లను అడ్డుకున్నారు.

## కార్పొరేషన్లకు తేదేపా ప్రభుత్వంలో మహర్దశ



**వింజమూరు, జనవరి29,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసి ,మైనార్టీ, ఒబిసి కార్పోరేషన్లకు టిడిపి రాకతో మర్ధశ పట్టిందని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం రుణాలు మంజూరు చేసి ఆదుకునేదని, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం చేసిందన్నారు. మరళా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పోరేషన్లకు మహర్ధశ కల్పించిందన్నారు. అందులో భాగంగా మండలానికి బిసి కార్పోరేషన్ ద్వారా 43యూనిట్లు మంజూరు చేసిందన్నారు. బిసిలకు 30, కాపులకు 4, ఇబిసికి 2, రెడ్డి సామాజిక వర్గానికి 3, కమ్మ సామాజిక వర్గానికి 2, ఆర్యవైశ్యులకు 1, బ్రాహ్మణ సామాజిక వర్గానికి 1 మొత్తం 43యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఈరుణాలను పొందేందుకు ఆయా బ్యాంక్ సర్వీస్ ప్రాంతాల అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. చాకలికొండ ఎపిజిబి పరిధిలో చాకలికొండ, జనార్ధనపురం, కాటేపల్లి, గుండెమడకల ఎపిజిబి పరిధిలో నల్లగొండ్ల, గుండెమడకల, శంఖవరం, మిగిలిన యూనిట్లుకు వింజమూరులోని అన్ని బ్యాంకులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జనవరి 30నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా పరిధిలోని సచివాలయాల్లో ఎపిఎంఎంఎస్ పోర్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

## కుక్కల బెడదకు నివారణ చర్యలు

**దగదర్తి, జనవరి 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దగదర్తిలో కుక్కల బెడదకు పంచాయతీ ఆధ్వర్యంలో నివారణ చర్యలు చేపడుతున్నారు. బుధవారం కుక్కల్ని పట్టేవారిని పిలిపించి వాటిని పడుతున్నారు. దగదర్తిలో కుక్కలు విపరీతంగా ఉన్నాయి. కుక్కలు చాలా మందిని కరవడంతో ప్రజల కోరిక మేరకు పంచాయతీ తరుపున సర్పంచ్ సీనయ్య వైస్ సర్పంచ్ నాగేశ్వరరావు పంచాయతీ సెక్రటరీ కుక్కలు పట్టే వారిని పిలిపించి వాటిని చంపకుండా పట్టుకుని బోన్లో వేసి దూరంగా విడిచి పెట్టాలని చెప్పడంతో కుక్కలు పట్టడం ప్రారంభించారు. మూడు రోజుల వరకు ఉండి ఊర్లో ఉన్న అన్ని కుక్కలను పట్టుకుంటామని వచ్చినవారు చెప్పారు. పంచాయతీ తరుపున చేస్తున్న మంచి పనికి దగదర్తి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాచిరాజుకి నివాళులర్పించిన నుడా చైర్మన్



**నెల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్టీఆర్ వీరాభిమాని మాచిరాజు తిరుపతిరాజు నగరంలో ఉన్న ఆయన నివాసంలో నెల్లూరు డవలప్‌మెంట్ అధారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీణివాసులురెడ్డి, ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకుఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నాడు. బాలాజీ, ఆకుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం



కోవూరు,జనవరి 29 పభాతవార్త : కోవూరు మండల పరిధిలోని చుండిగుంట గ్రామంలో బుధవారం వేగూరు పశు వైద్యులు డాక్టర్ షబానా ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కూడా ఈ సందర్భంగా నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు తప్పనిసరిగా పశు సంవర్ధక శాఖ ఇస్తున్న సలహాలు, సూచనలను తప్పక పాటించాలన్నారు. ఈ సందర్భంగా పాడి పశువులకు గేదెలకు నట్టల నివారణ మందు, నులిపురుగుల మందు, గర్భాశయాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ సజ్జాద్ అహ్మద్, పశు సహాయకులు ఉన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించిన మున్సిపల్ అధికారులు




**కావలి, జనవరి29 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో అక్రమకట్టడాలను బుధవారం జెసిబితో మున్సిపల్ అధికారులు తొలగించారు. కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆదేశాలమేరకు ఇందిర మ్మకాల నీరోడ్డు, రైల్వేట్రాక్ లెఫ్ట్‌సైడ్, రేడియోపార్క్, భవాని వీధి, తుఫాన్‌నగర్, కొత్తశివాలయం వీధుల్లో అక్రమ కట్టడాలను గుర్తించి కావలి పురపాలకసంఘ టౌన్‌ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించేశారు.

## ముసునూరు జెడ్పీస్కూల్‌లో రహదారి భద్రతా ఉత్సవాలు



**కావలి, జనవరి29 ప్రభాతవార్త** సింహపురి ఎక్స్‌ప్రెస్ వే ముసునూరు టోల్‌ప్లాజావారి ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బుధవారం ముసునూరు జెడ్పీస్కూల్‌లో రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్డుపై ప్రయాణించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుప్రమాదాలు, అతివేగం, మద్యంసేవించి వాహనాలు నడపడం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 16వ జాతీయ రహదారి ప్రాజెక్టుహెడ్ శివకుమార్, ఆపరేషన్ హెడ్ ఆనంద్, టోల్‌ప్లాజా మేనేజర్ గణేష్, నర్సింగారావు, పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య, కేశవ్, సేఫ్టీ ఆఫీసర్ పృధ్వీ, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసి తప్పనిసరిగా చేయాలి : ఏడిఏ శేషగిరి



**కొడవలూరు (విడవలూరు), జనవరి 29, ప్రభాతవార్త** మండలంలోని కమ్మపాలెం, రేగడిచెలిక గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారిని పి. సత్యవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు ఈకేవైసి చేయించుకోవాలన్నారు. రైతులం దరూ సాగు ఖర్చు తగ్గించి నాణ్యమైన పంట సాగు చేసే వైపు మగ్గు చూపాలని వీలైనంత వరకు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. కమ్మపాలెంలో వరి పొలాలను పరిశీలించి కాండం తొలిచిపురుగు ఆశించి ఉన్నదని నివారణకు తొలి దశలో వేప నూనె క్లోరోపైరీఫాస్ 50 శాతం ఈసి ముందు పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ ఎం. శేషగిరి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి తెలియపరుస్తూ రైతులందరూ నానో యూరియా వాడుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు డ్రోన్స్ వినియోగం, డ్రోన్స్ యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఏడిఏ కోవూరు డి. సుజాత మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం కింద బ్రోమోడలిన్ మందు అందుబాటులో ఉన్నదని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ లక్ష్మి, విఏఏలు ఓ. సుజిత్, డి. నవీన్ కుమార్, డి. శివజ్ఞాన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై హెల్మెట్ తప్పనిసరి



**అనంతసాగరం, జనవరి29,ప్రభాతవార్త:** బైక్, స్కూటర్ నడిపే ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని సోమశిల ఎస్ఐ పి.అనూష పేర్కొన్నారు. బుధవారం సోమశిల పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండ్ సెంటర్‌వరకు ఆమె బైక్‌పై అవ గాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని , కారునడిపేవారు సీట్ బెల్టు విధిగా వేసుకోవాలన్నారు. అతివేగంగా వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ ఆంజనేయులు, వరలక్ష్మి, పోలీసులు , వాహనదారులు పాల్గొన్నారు.

## అంకినపల్లిని పరామర్శించిన ఆనం



**వింజమూరు, జనవరి29,ప్రభాతవార్త:** మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ గుండెమడకల నివాసి అంకినపల్లి ఓబులురెడ్డిని బుధవారం నెల్లూరు సెంట్రల్ బ్యాం క్ మా జీ చైర్మెన్ ఆనం విజయకుమార్‌రెడ్డి గుం డెమడకల గ్రామానికి వచ్చి ఓబులురెడ్డిని పరా మ ర్శించారు. ఇటీవల ఓబులురెడ్డి సతీమణి కౌశల్యమ్మ మృతి చెందారు. ఈనేపథ్యంలో విజయకుమార్‌రెడ్డి ఓబులురెడ్డినివాసానికి వెళ్ళి కౌశల్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సైదాపురం ఎమ్మార్వో, వీఆర్వోలను సస్పెండ్ చేయాలి



**నెల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త** గిరిజన యానాది కులస్తుడు యాటగిరి శివయ్య ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన సైదాపురం ఎమ్మార్వోతో పాటు కమ్మవారిపల్లికి చెందిన వీఆర్వోను వెంటనే సస్పెండ్ చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు పెంచలయ్య డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా సర్వజన ప్రభుత్వ పెద్ద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గిరిజనుడు యాటగిరి శివయ్యను యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సైదాపురం మండలం కమ్మవారిపల్లికి చెందిన యాటగిరి శివయ్య కుటుంబ సభ్యులు గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ నిమ్మ చెట్లు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. మైనింగ్ అధికారులతో కుమ్మక్కై స్థానిక తహాశీల్దార్ వీఆర్వోలు గ్రామంలో సాగుచేసుకుంటున్న పలువురిని వదిలేసి కేవలం గిరిజన కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. యాటగిరి శివయ్య తల్లి రమణమ్మ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మానికల మురళి, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, నాయకులు తిరువీధి సతీష్ చంద్ర, నాగమణి పొట్టేళ్ల నాగరాజు, శేషయ్య, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్‌సోర్స్ కంపెనీకి 13 మంది ఎమ్మెస్సార్ విద్యార్థుల ఎంపిక



**కావలి, జనవరి29 ప్రభాతవార్త** కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫస్ట్‌సోర్స్ కంపెని క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 13 మంది ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ప్రిన్సిపాల్ ఉమలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కళాశాలలో ఫస్ట్‌సోర్స్ కంపెనీ నిర్వహించిన ఎంపికలకు 40 మంది విద్యార్థులు హాజరుకాగా వివిధ పరీక్షలు నిర్వహించిన అనంతరం 13 మంది ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం 3లక్షల రూపాయలు ఉంటుందన్నారు. హైదరాబాద్, చెన్నై కేంద్రాలలో ఎంపికైనవారు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెని హెచ్ఆర్ సుమిత్, అనిల్‌కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత జీవితానికి రక్ష

### - సురక్షిత అలవాట్లను ప్రోత్సహించడానికి రోడ్ సేఫ్టీ మార్చ్



**ముత్తుకూరు, జనవరి 29, ప్రభాతవార్త** దేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒక్కటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి బుధవారం రోడ్ సేఫ్టీ మార్చ్‌ను నిర్వహించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం, రోడ్లపై బాధ్యతాయుత ప్రవర్తనను ప్రోత్సహించడం లక్ష్యంగా హెచ్ఎస్ఈ, సెక్యూరిటీ బృందాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించార. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా రహదారి భద్రత జీవితానికి రక్ష అనే థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహించారు. అతివేగాన్ని నివారించడం, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం లేదా సహ ప్రయాణికులతో సంభాషణల్లో పాల్గొనడం వంటి పరధ్యానాలను తగ్గించడం, మద్యం సేవించి లేదా అలసటతో డ్రైవింగ్ చేయకుండా ఉండటం రోడ్డు మార్చ్ యొక్క ఉద్దేశం. ఈ సందర్భంగా ఆపరేషన్స్, మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌లో మేము మా ఉద్యోగులు కాంట్రాక్టర్లు సమాజం యొక్క భద్రత, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ రహదారి భద్రత మార్చ్ అందుకు ఒక నిదర్శనం బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడానికి రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు.
ఫోటో3: పల్లాను కలిసిన చల్లా.

## పల్లాను కలిసిన చల్లా



**వింజమూరు, జనవరి29, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు యాదవ్‌ను టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ బుధవారం అమరావతిలో మర్యా దపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. పార్టీ పటిష్టతకు చేపట్టిన సభ్యత్వ నమోదు గురించి వివరించారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ ఎఎంసి చైర్మెన్ పదవిని తన పేరు పరిశీలించాలని కోరారు. పార్టీకోసం కార్యకర్తగా అంకితభావంతో పనిచేశానని, పార్టీ విజయానికి కృషి చేశానన్నారు. పల్లా స్పందిస్తూ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కర్నం శ్రీనివాసులునాయుడు, భోగిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జబికెఆర్ ఎస్టీ కాలనీ వరకు నాలుగులైన్ల రోడ్డును పొడిగించాలి



**వింజమూరు, జనవరి29,ప్రభాతవార్త:** కావలి నుండి దుత్తలూరు వరకు వెళ్ళే హైవే రోడ్డు నిర్మాణం ప్రస్తుతం జరుగుతుంది. వింజమూరు బంగ్లా సెంటంలోని వైఎస్ఆర్ విగ్రహం , అంబేద్కర్ విగ్రహాలను రోడ్డు నిర్మాణాల కొరకు తొలగించాల్సిన నేపథ్యంలో రహ దారి పిఆర్ఓ మురళీకృష్ణారెడ్డి , ఇంజనీర్ రవి, వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లాల కొండారెడ్డితో, అంబేద్కర్ ధర్మపోరాట సమితి నాయకులు గుజ్జు చెన్నయ్య, పెద్దేటి చెన్నయ్యలతో చర్చించారు. పిఆర్ఓ మురళీకృష్ణారెడ్డి అభ్యర్ధన మేరకు విగ్రహాలను తీసి పక్కన పెట్టి మళ్ళీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా పల్లాల కొండారెడ్డి వింజమూరు బంగ్లాసెంటర్ లోని ఆలయం వరకే నాలుగులైన్ల రోడ్డు నిర్మాణం జరుగుతుందని , మరో కిలోమీటరు దూరంలో జిబికెఆర్ ఎస్టీకాలనీ, పేదలు నిర్మించుకుంటున్న పక్కా గృహాల వరకు సుమారు 1కిలోమీటరు వరకు నాలుగురోడ్ల నిర్మాణం జరిగితే చెరువుకట్టపైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఆంజనేయస్వామి మలుపు వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారని అలాంటి ప్రమాదాలు జరగకుండా ఆప్రాంతం వరకు రోడ్డు వెడల్పు చేయాలని కోరారు. మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ టెండర్‌లో సూచించిన విధంగానే రోడ్డు నిర్మాణం చేపట్టగలమని ఆయన తెలిపారు.

## బోగోలులో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం




**బిట్రగుంట జనవరి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లోని స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం లో బుధవారం అమర చారిటబుల్ ట్రస్ట్ మరియు హెచ్ సి జి ఎమ్ ఎన్ ఆర్ ఒంగోలు క్యాన్సర్ సెంటర్ సంయుక్తంగా క్యాన్సర్ శిబిరం నిర్వహించారు. స్థానిక వైద్యులు సహకారం తో నిర్వహించిన ఈ శిబిరం లో క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆళ్ల. దీప్తి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ జి. వాసుబాబు,, మార్కెటింగ్ సిబ్బంది, స్థానిక వైద్యులు డాక్టర్ ఆనందసాగర్ రోగులను పరీక్షించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. సాయి సేవకులు తమ సమహకారాన్ని అందించారు.

## 1న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**కొడవలూరు (విడవలూరు), జనవరి 29, ప్రభాతవార్త** మండలం తాటేకుల దిన్నె పంచాయితీ సంగాయపాలెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న జిల్లా స్థాయి కబడ్డి పోటీలు జరుగుతాయని నిర్వాహకులు అశోక్, సాగర్, మహిధర్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. పోటీలో పాల్గొనే రోజు ఉదయం 9 గంటలకు ప్రవేశ రుసుము వంద రూపాయిలు టీం పేరు నమోదు చేసుకోవాలి. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద రూ. 20 వేలు, రెండవ బహుమతి రూ. 15 వేలు మూడవ బహుమతి రూ. 12 వేలు, నాలుగవ బహుమతి రూ. 10 వేలు, ఐదవ బహుమతి రూ. 5 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిసర ప్రాంతాల క్రీడాకారులు తప్పనిసరిగా పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం



**ఉదయగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి అన్నపూర్ నగర్‌లో గల బీజేపీ కార్యాలయం నందు బీజేపీ కార్యవర్గ సమావేశం బుధవారం మోటపోతుల చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని, మండల గౌరవ అధ్యక్షులు చల్ల సుబ్బారత్నం మండల ఉపాధ్యక్షులు కార్తీక్ ప్రధాన కార్యదర్శిగా కాజా నాయబ్ రసూల్ మస్తాన్ సుదర్శన్, మాజీ మండల అధ్యక్షులు నెల్లూరు వెంకటస్వామినాయుడు, మండల మోర్చా అధ్యక్షురాలు సలోమి, మండల ప్రధాన కార్యదర్శిగా ఆవుల సౌందర్యగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు వెంకటస్వామి నాయుడు, రాష్ట్ర బీజేపీ నాయకులు ఆవులు రోశయ్య యాదవ్, మైనార్టీ నాయకులు షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కావలివాసి విక్టర్‌కు డాక్టరేట్ ప్రధానం



**కావలిరూరల్, జనవరి29 ప్రభాతవార్త :** విశాఖపట్నంలోని క్రైస్ట్ చర్చినందు 24వ నేషనల్ ఇండిపెండెంట్ కౌన్సిల్ బిషప్ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ మార్టిన్ కాట్రగడ్డ నిబ్ యొక్క విశిష్టత, వారు చేస్తున్న కార్యక్రమాలను తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా బిషప్ ఎం.ఎ.పాల్, బిషప్ ఐజక్ దామెర్ల, రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ అధ్యక్షులు బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలివాసి బట్టేపాటి గిద్యోన్ విక్టర్ "త్రీ డైమ్యాన్షనల్ ఆఫ్ మ్యాన్" అను అంశంపై రీసెర్చ్ చేసినందుకుగాను అంతర్జాతీయ డ్యాప్స్ ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీవారు అందించిన గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా నెల్లూరు క్రిష్టియన్ మైనార్టీ ఫారం అధ్యక్షులు పాడేటి థామస్, కావలి పాస్టర్ అధ్యక్షులు ఆకుల యేసుబాబు, షిఫ్ట్ టీమ్ కోఆర్డినేటర్ కృపారావు, కన్వీనర్ చంద్రశేఖర్, మినిస్ట్రీస్ జీసస్ పాల్ మినిస్ట్రీస్ పాస్టర్ జోసెఫ్ తదితరులు అభినందనలు తెలియచేశారు.

## మున్సిపల్ కమీషనర్‌కు ప్రశంశాపత్రాన్ని అందచేసిన ప్రభుత్వ డాక్టర్



**కావలి, జనవరి29 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కు మాం ్కు ఏరియావైద్యశాల బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి బుధవారం ప్రశంశాపత్రాన్ని అందచేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి ఈ ప్రశంశాపత్రాన్ని అందచేశారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కావలి ఏరియాహాస్పిటల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కమీషనర్ రక్తదానం చేశారని అందుకు ప్రశంశాపత్రాన్ని అందచేయడం జరిగిందని విజయవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్‌వారియర్స్ టీమ్ నిర్వాహకులు వినయ్‌కుమార్, మహ్మద్ అబ్దుల్‌అలీంలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు పాలనలో మహిళలకు చేయూత

### చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయి తీలోని బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కు వద్దమెప్మా అర్బన్ మార్కెట్‌ను చైర్‌పర్స న్ మోర్ల సుప్రజా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌ప ర్సన్ మాట్లాడుతు చంద్ర బాబునా యుడు పాలనలో మహిళలకు పెద్ద పీట వేశారని ,వారికి చేయూత నందిస్తున్నారని ఆమె ప్రశంసించారు. పొదుపు మహిళలు తయారు చేసే గృహోపయోగ ఉత్పత్తులు కొని వారిని ప్రోత్స హించాలని కోరారు. మహిళా సాధి కారతే లక్ష్యంగా మెప్మా ద్వారా నామమాత్ర వడ్డీతో ప్రభుత్వం కల్పిస్తున్న రుణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళాభ్యున్నతికి కృషి చేస్తున్న మెప్మా సిబ్బంది సేవలను చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజా మురళీ అభినందించారు. మెప్మా ద్వారా మహిళలకు రుణ సౌకర్య కల్పనే కాకుండా ఏసి, గీజర్, వాటర్‌ప్యూరిఫైయర్ వంటి గృహోపకణాల రిపేర్లు సేవలు అందివ్వడం అభినందనీయమని అన్నారు. పదో వ తరగతి చదువుకున్న నిరుద్యోగులకు ఎల్‌ఐసి భీమా సంస్థ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని మెప్మా అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, మెప్మా ఐబి అంకయ్య, సిఓ నర్మదా, ఎస్ఎస్ మార్కెటింగ్ బి.కాంతయ్య, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రసాద్, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం ఎల్సీడీసీ సర్వే పరిశీలన



**నెల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు జిల్లాలో జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేను ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్రం వైద్య బృందం బుధవారం జిల్లాలో పర్యటించింది. ముందుగా జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలి, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. లెప్రసీ(కుష్టు) వ్యాధి సర్వేకి సంబంధించిన రికార్డులు, ఆన్‌లైన్ రిపోర్టులు పరిశీలించారు. ఈ సందర్భంగా సెంట్రల్ లెప్రసీ డివిజనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంగనాథ్, కన్సల్టెంట్ డాక్టర్ పురోహిత మాట్లాడుతూ దేశాన్ని కుష్టు రహిత సమాజంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో కుష్టు వ్యాధిపై జరుగుతున్న సర్వేను 100 శాతం నాణ్యతతో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కొడవలూరు పీహెచ్‌సీ పరిధిలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వే సందర్భంగా అక్కడి ఇళ్లకు మార్కింగ్ వేసిన విధానం. సర్వే తీరు బాగుందని కొనియాడారు. అనంతరం నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న కుష్టువ్యాధి గ్రస్తులకు ఏర్పాటు చేసిన టీహెచ్ వార్డును పరిశీలించారు. తర్వాత బీవీ నగర్‌లోని డిఎప్పటీ కేంద్రంలో కుష్టు రోగులకు జరుగుతున్న పరీక్షలు, ట్రీట్మెంట్ సేవలను తనిఖీ చేశారు. అనంతరం మనుబోలు పీహెచ్‌సీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత, అడిషనల్ డీఎంహెచ్‌సీ చార్టర్ ఖాదర్‌వలి, జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, టీహెచ్ వారున మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, డీఎస్ఐటీ కోఆర్డినేటర్ సతీష్, ఫిజియోథెరపిస్ట్ నరసింహులు, మోహన్‌రావు, మల్లమ్మ, ప్రసాదచారిలు పాల్గొన్నారు

## 31న కన్యకాపరమేశ్వరి అగ్నిప్రవేశ మహోత్సవం



**నెల్లూరు, జనవరి29 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్ పేటలో వెలసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో ఈనెల 31న శుక్ర వారం అమ్మవారి అగ్ని ప్రవేశ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిం చనున్నామని దేవస్థానం చైర్మన్ కోట గురుబ్రహ్మం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఏటా అమ్మవారి అగ్ని ప్రవేశ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది ఈనెల31న ఉదయం పెన్నానదీ తీరం నుండి గంగాదేవి పూజ మహోత్సవం, నదీస్నానం, కలశతీర్థం, గణపతిపూజ, లక్ష్మీగణపతి హోమం, శ్రీలలిత సహస్రనామం , రుద్రహోమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. సాయంత్రం కన్యపూజతోపాటూ నిప్పుల గుండం కార్యక్రమాన్ని చేపట్టనున్నామని, ఇందులో పాల్గొన దలచిన భక్తులు వారి వారి పేర్లను ఆలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముగరావు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాయణ చంద్రబాబు నాయుడు అమ్మవారి అగ్నిప్రవేశ మహోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించటం సంతోషంగా ఉందన్నారు. దీనికై రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రిని కలిసి ఆర్యవైశ్యులం అందరం ఆయనకి దన్యవాదాలు తెలుపటం జరిగిందన్నారు. ఈ శుక్రవారం పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారిని ముఖ్యమంత్రి దర్శించుకుని వస్త్రాలను అందించనున్నారని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు అందరూ కలిసి ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. అనంతరం గోడ ప్రత్తులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గౌరవాధ్యక్షులు కోండా ప్రవీణ్ శంకర్, ప్రదాన కార్యదర్శి నిచ్చెన మెట్ల చిరంజీవి, సభ్యులు కృష్ణప్రియ, వెంకటసత్యనారాయణ, మురళీకృష్ణ, ఆర్యవైశ్య నాయకులు మెంటా బ్రహ్మాం గుప్త, సురేష్, హరికృష్ణ, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంపై ఆడిటింగ్



**ఉదయగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీపీ ఎస్‌డీడబ్ల్యు పాఠశాలలో బుధవారం ఆడిటింగ్ కార్యక్రమం జరిగింది. గుంటూరు సీఆర్‌డీ కమీషనర్ కార్యాల యం నుంచి జి.కళ్యాణ్ కుమార్ మిడ్‌డే మిల్స్ అటెండెన్స్ ఎస్ఎస్ఏ పనులు వివరాలు పలు రికార్డులను ఆయన ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ఆన్‌లైన్ హాజరు భోజనం డ్రాపౌట్ వంటి పలు అంశాలపై పరిశీలించామన్నారు. ప్రధానోపాధ్యాయులు షబ్బీర్, ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## వెలుగు కార్యాలయంలో రోడ్డు భద్రతా

### వారోత్సవాలపై అవగాహన



**సంగం జనవరి 29 ప్రభాతవార్త :** సంగం వెలుగు కార్యాలయంలో ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ రాములు, తహసిల్దారు సోమ్లానాయక్, ఎస్ఐ రాజేష్, ఇఒపిఆర్‌డి వరప్రసాద్ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై అన్నీ శాఖల అధికారులు సిబ్బందితో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాణం ఎంతో విలువైనది .ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను వైద్యచికిత్స అందిస్తే ప్రాణాలు నిలబడుతాయని అన్నారు. ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులకు సహాయం చేసే వ్యక్తులకు ప్రభుత్వం తగిన పారితోషకం ఇస్తుందని మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ రాములు తెలిపారు. ఈకార్యక్రమంలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలను అభినందిస్తు విద్యార్థుల ప్రదర్శన



**బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ విద్యార్థులు శ్రీహరి కోటలోని సతీష్ దావన్ స్పేస్‌సెంటర్ నుండి నింగికేగిన పీఎస్ఎల్వీ రాకెట్ విజయవంతమైన సందర్భంగా , శ్రీహరి కోట నుండి దీనితో వంద రాకెట్లు పంపారని దానికి విజయానికి చిహ్నంగా 100 ల సంఖ్యలో విద్యార్థులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు మన దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలు ఉన్నారని వారి కృషి కారణంగా బుధవారం స్పేస్‌లో మన యొక్క కీర్తి ప్రపంచంలో అత్యున్నత శిఖరాలలో ఉన్నదని దీనికై కృషి చేసిన ప్రతి శాస్త్రవేత్తను దేశ ప్రజలందరు అభినందించాలని అన్నారు. విద్యార్థులు వారి స్పూర్తిగా తీసుకొని భావి బారతశాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిఫల్ సురేఖ, ఉపాధ్యాయులు అమీర్, గిరిజ, ఆమని, అనిత, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## సైదాపురం ఎమ్మార్వో, వీఆర్వోలను సస్పెండ్ చేయాలి

### క్వార్జ్ యాజమాన్యంతో కుమ్మక్కై గిరిజనులను ఇబ్బందులు పెడుతారా కేసీ పెంచలయ్య డిమాండ్



**నెల్లూరు అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇంచార్జి కలెక్టర్ కె. కార్తీక్‌కు యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గిరిజన యానాది కులస్తుడు యాటగిరి శివయ్య ఆత్మహత్య ప్రయ త్నానికి కారణమైన సైదాపురం ఎమ్మా ర్వోతో పాటు కమ్మవారి పల్లికి చెందిన విఆర్ఓకు వవెంటనే సస్పెండ్ చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు పెంచలయ్య డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గిరిజనుడు యాటగిరి శివయ్యను యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సైదాపురం మండలం కమ్మవారిపల్లికి చెందిన యాటగిరి శివయ్య కుటుంబ సభ్యులు గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ నిమ్మ చెట్లు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నార న్నారు. మైనింగ్ అధికారులతో కుమ్మక్కై స్థానిక తహశీల్దారు, విఆర్ఓలు గ్రామంలో సాగుచేసుకుంటున్న పలువురిని వదిలేసి కేవలం గిరిజన కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. యాటగిరి శివయ్య తల్లి రమణమ్మ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. యానాదుల సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు మానికల మురళి, మహిళా అధ్యక్షురాలు చెం భేటి ఉష, నాయకులు తిరువీధి సతీష్ చంద్ర, నాగమణి పొట్టేళ్ల నాగరాజు, శేషయ్య, నేతలు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



**ఆత్మకూరు, జనవరి29, ప్రభాతవార్త:** పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం మున్సిపల్‌కమీషనర్ గంగాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన భోజనం చేసి పదార్థాలను రుచి చూశారు. అన్యాక్యాంటీన్‌లో భోజనం చేస్తున్నవారిని భోజన పదార్థాలు ఎలా ఉన్నాయని అడిగ్గా వారు భోజనం బాగుందని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం ఇంత తక్కువ ధరకు భోజనం అందించడం సంతోషకరమని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించండి!



**నెల్లూరు, జనవరి29 ప్రభాతవార్త-విద్య :**2025 మార్చి ఒకటవ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సక్రమ నిర్వహణకు పూర్తిగా సహకరించాలని, సమర్థవంతంగా నిర్వహించాలని నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక కేఏసీ జూనియర్ కళాశాలలో పరీక్షల నిర్వహణపై కళాశాలల నిర్వాహకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 3 తేదీలలో 187 జూనియర్ కళాశాలల్లో జరగనున్న నైతిక మరియు మానవీయ విలువలు, పర్యావరణ విద్య పరీక్షలకు జిల్లాలో 28,176 మంది హాజరు కానున్నరన్నారు..5 వ తేదీ నుండి జరగనున్న వొకేషనల్ ప్రాక్టికల్స్ కు 21 కేంద్రాలలో 2275 మంది; 10 నుండి 20 తేది వరకు 121 కేంద్రాలలో సైన్స్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 23,507 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా మార్చి 1వ తేదీ నుండి జరగనున్న థియరీ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలోని 79 పరీక్ష కేంద్రాల్లో 29,176 మంది మొదటి సంవత్సరం, 25024 మంది రెండవ సంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నారని ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐవో) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులు కల్పనపై ప్రిన్సిపాళ్ళు శ్రద్ధ వహించాలని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్ఐవో సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలను, సదుపాయాలను సమకూర్చుకొని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని నెల్లూరు జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ఠీ.మధుబాబు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను డౌన్లోడ్ చేసుకుని పరీక్షలను నిర్వహించే విధానం గురించి జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు బి. దీనదయాళ్ వివరించగా, జవాబు పత్రాల మూల్యాంకనం, మార్కులను ఆన్ లైన్లో పొందుపరిచి, వాటిని బట్వాడా చేసే విధానాన్ని మరో సభ్యులు శి. వేణుగోపాల్ వివరించారు. కళాశాలలకు ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ బోర్డు కేటాయించిన కొత్త కోడ్ నెంబర్లను, 3 దఫాలుగా జరిగే పరీక్షా కేంద్రాల వివరాలను మరో సభ్యులు కె.కొండయ్య విశదీకరించారు. వొకేషనల్ ప్రాక్టికల్స్ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మరో సభ్యుడు డిబీ. శ్రీనివాసరావు వివరించారు జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, లెక్చరర్లు, ఆర్ఐవో కార్యాలయ సూపరింటెండెంట్ రాజారెడ్డి తదితరులు పాల్గొనగా, సమా వేశానంతరం అన్ని కళాశాలలకు పరీక్షా సామాగ్రిని అందజేసారు

## డాక్టర్ ప్రభాకర్ నాయుడును సత్కరించిన బీస్ సభ్యులు



**కావలిరూరల్, జనవరి29 ప్రభాతవార్త :** బలిజ ఉద్యోగుల అభ్యదయ సేవాసమితి (బీస్) వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బలిజ ఉద్యోగుల అభ్యదయ సేవాసమితి కావలి కమిటిసభ్యులు బుధవారం మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రజావైద్యులు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడును ఆయన వైద్యశాలలో కలిశారు. మెమెంటో అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బలిజ ఉద్యోగుల అభ్యదయ సేవాసమితి కావలి ప్రెసిడెంట్ నాగిశెట్టి శ్రీనివాసరావు, సెక్రటరి బండికోటి చలపతిరావు, కమిటి సభ్యులు నాగిశెట్టి వెంకట సతీష్, పాశం శ్రీనివాసులు, శివయ్య, పివి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 9వ తరగతి విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య



**ఇందుకూరుపేట, జనవరి 29, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని జగదేవిపేట ఆదెమ్మ సత్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినీ దుర్గ ఇంట్లోని బాత్ రూమ్‌లో చున్నీతో ఉరేసుకుని మృతి చెందినట్లు బుధవారం మృతురాలు తల్లి ఆనంతోచి లావణ్య తెలిపారు. విషయం తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతురాలు దుర్గ ట్యూషన్ కొరకు నెల్లూరు రూరల్ మండలం1 వడివిజన్ నారాయణరెడ్డి పేటలోని సురేష్ ట్యూషన్‌కు పోతున్నట్లు సమాచారం. విద్యార్థి చదువుతున్న పాఠశాలలో ఎటువంటి సమస్య లేదని తెలుస్తుంది. ట్యూషన్‌లో కానీ, ట్యూషన్‌కు పోవు రాకపోకల్లో కానీ విద్యార్థికి తీవ్రమైన సమస్యలు ఎదురై ఉండవచ్చుని స్థానిక సమాచారం. పూర్తి వివరాలు పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. దుర్గ మృతదేహాన్ని పంచనామ నిమిత్తం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు.

# స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి చేయండి కమిషనర్ సూర్యతే



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త:** చెత్త రహిత స్వచ్ఛ నెల్లూరు సాకారానికి అధికారులు సిబ్బంది వార్డు సచివాలయ కార్యదర్శులు నిరంతరం కృషి చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీలలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో గార్బేజ్ పాయింట్లను గుర్తించి, పబ్లిక్ హెల్త్ విభాగము వారికి వివిధ ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. దొంతాలి, అల్లీపురం కంపోస్ట్ యార్డ్ లలోని చెత్తను ప్రత్యేక కాంపాక్టర్ ద్వారా అల్లీపురం నుంచి దొంతాలి కి తరలించేందుకు అయ్యే ఖర్చుతోనే ఒక ట్రిప్ కు 32 టన్నుల చెత్తను ఒక కాంపాక్టర్ ద్వారా గుంటూరు వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు తరలిస్తున్నామన్నారు.

**వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ మంజూరు** కాంపాక్టర్ ట్రయల్ రన్ కూడా నిర్వహించడం జరిగినదని తెలిపారు. ప్రస్తుతం వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నగరపాలక సంస్థకు దగ్గరగా వెంకటాచలంలో ఇప్పటికే మంజూరు కాబడినదని, ప్లాంట్ నిర్మించేందుకు 20 ఎకరాల స్థలాన్ని గుర్తించామని తెలియజేశారు. ప్లాంట్ నిర్మాణం పూర్తి అయ్యే వరకు చెత్తను గుంటూరు ప్లాంట్ కు తరలించనున్నామని కమిషనర్ తెలిపారు. నగరములో ప్రతి రోజు ఉత్పన్నమయ్యే చెత్తను ఒక చోట చేర్చడానికి నగర పరిధిలో 5 ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించామని, గుర్తించిన ఖాళీ స్థలాల వద్దకు వాహనముల ద్వారా చెత్తను తరలించి అక్కడ ఏర్పాటు చేసిన కాంపాక్టర్లు ద్వారా గుంటూరు వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు తరలించేందుకు చర్యలు చేపట్టబోతున్నామని వివరించారు.

**చెత్త సేకరణ వాహనముకే ఇవ్వాలి** నగర ప్రజలకు వాతావరణ కాలుష్యం లేకుండా ఉండేందుకు దోహద పడుతుందన్నారు. అదేవిధంగా నగర ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలు కేవలం చెత్త సేకరణ వాహనములకు మాత్రమే చెత్తను అందించే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి డివిజనులో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియ జరిగేలా పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని, నగరములో ప్లాస్టిక్ వాడకాన్ని నగర ప్రజలు తగ్గించుటకు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

**స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యాచరణ** పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సహకారంతో సమన్వయంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యాచరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరములోని ప్రతి వ్యాపార, వాణిజ్య క్రయ విక్రయాలకు నగరపాలక సంస్థ వారి ట్రేడ్ లైసెన్సు ద్వారా అనుమతి ఖచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రేడ్ లైసెన్సుల మంజూరు పై స్వయంగా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు. సచివాలయ పరిధిలోని నిరుపయోగంగా ఉన్న పుష్‌కార్టులు, డస్ట్ బిన్స్‌లను తొలగించి, వెంటనే అదే స్థానంలో క్రొత్తవి ఏర్పాటు చేయాలని, ఫ్లోర్ పాయింట్ల నిర్మూలన చర్యలలో భాగంగా ఆయా ప్రాంతాలను శుభ్రపరిచి ప్యాచ్ వర్కులు, పెయింటింగ్‌పనులు చేయవలసినదిగా ఆదేశించారు. ఇప్పటికే నగరము లో 940 గుంతలు ప్యాచ్ వర్కుతో పూర్తి చేసియు న్నామని, ప్రతీ వార్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వార్డు పరిధిలో గల కాలువలలో పూడికలు 2, 3 రోజుల్లో స్పెషల్ లేబర్ ద్వారా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పార్కులు పరిశుభ్రంగా ఉంచాలి** సచివాలయ పరిధిలోని పార్కులు పరిశుభ్రంగా ఉండేలా ఇంజినీరింగ్ అధికారుల సమన్వయంతో తనిఖీ చేసి ప్రజలకు ఆహ్లాద వాతావరణమును కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. సచివాలయ పరిధిలో రోడ్ల పై సంచరించే జంతువులను గుర్తించి సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలని, "యాంటీర్యాబిస్" కార్యక్రమము క్రింద వీధి కుక్కలను గుర్తించి వెటర్నరీడాక్టర్ కు సమాచారము అందించాలని ఆదేశించారు. చెత్త సేకరణ వాహనములు ఉదయం 5.30 గంటలకు చెత్త సేకరణకు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకొని, ప్రతి వాహనము 5 ట్రిప్‌లుఖచ్చితముగా తిరిగి చెత్త సేకరణ చేసేలా పర్యవేక్షించాలని సూచిం చా రు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీ సర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్ మో హన్, సూపరింటెండెంట్, శానిటరి సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యద ర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.